# ద్వితీయోపదేశ కాండము 23వ అధ్యాయము

## యెహోవా సమాజములో చేరకూడని వారు

1 గాయమునొందిన వృషణములు గలవాడేగాని మర్మాంగము కోయబడినవాడేగాని యెహోవా సమాజములో చేరకూడదు.
2.వానిలో పదియవ తరము వాడైనను ఎన్నడును యెహోవా సమాజములో చేరకూడదు. 3 అమ్మోనీయుడే గాని మోయాబీయుడేగాని
యొహోవా సమాజములో చేరకూడదు. వారిలో పదియవ తరము వారైనను ఎన్నడును యెహోవా సమాజములో చేరకూడదు.
4 ఏలయనగా మీరు ఐగుప్తులోనుండి వచ్చుచుండగా వారు అన్నపానములు తీసికొని మిమ్మును ఎదుర్కొనరాక, నిన్ను శపించుటకు
బహుమానములిచ్చి నదుల యరాములోని పెతోరులోనుండి నీకు విరోధముగా బెయోరు కుమారుడైన బిలామును పిలిపించిరి. 5 అయితే
నీ దేవుడైన యెహోవా బిలాము మాట విననొల్లకుండెను. నీ దేవుడైన యెహోవా నిన్ను ప్రేమించెను గనుక నీ దేవుడైన యెహోవా నీ
నిమి_త్తము ఆ శాపమును ఆశీర్వాదముగా చేసెను. 6 నీ దినములన్నిట ఎన్నడును వారి క్షేమమునైనను మేలునైనను విచారింపకూడదు.
7 ఎదోమీయులు నీ సహోదరులు గనుక వారిని ద్వేషింపకూడదు. ఐగుప్తుదేశములో నీవు పరదేశివైయుంటివి గనుక ఐగుప్తీయులను
ద్వేషింపకూడదు. 8 వారికి పుట్టిన పిల్లలలో మూడవ తరమువారు యెహోవా సమాజములో చేరవచ్చును.

**Deuteronomy 23** ***Who are shut out from the congregation.*** 23:1 He that is wounded in the stones, or hath his privy member cut off, shall not enter into the congregation of the LORD. 23:2 A bastard shall not enter into the congregation of the LORD; even to his tenth generation shall he not enter into the congregation of the LORD. 23:3 An Ammonite or Moabite shall not enter into the congregation of the LORD; even to their tenth generation shall they not enter into the congregation of the LORD for ever: 23:4 Because they met you not with bread and with water in the way, when ye came forth out of Egypt; and because they hired against thee Balaam the son of Beor of Pethor of Mesopotamia, to curse thee. 23:5 Nevertheless the LORD thy God would not hearken unto Balaam; but the LORD thy God turned the curse into a blessing unto thee, because the LORD thy God loved thee. 23:6 Thou shalt not seek their peace nor their prosperity all thy days for ever. 23:7 Thou shalt not abhor an Edomite; for he *is* thy brother: thou shalt not abhor an Egyptian; because thou wast a stranger in his land. 23:8 The children that are begotten of them shall enter into the congregation of the LORD in their third generation.

## మైలపడినవాడుపాళెము వెలుపలికి పోవలెను

9 నీ సేన శత్రువులతో యుద్ధమునకు బయలుదేరునప్పుడు ఏ దుష్కార్యమును చేయకుండ జాగ్రత్తపడవలెను. 10 రాత్రి
జరిగినదానివలన మైలపడినవాడు మీలో ఉండిన యెడల వాడు పాళెము వెలుపలికి వెళ్లిపోవలెను. 11 అతడు పాళెములో చేరకూడదు.
సాయంకాలమున అతడు నీళ్లతోస్నానము చేసి సూర్యుడు అస్తమించిన తరువాత పాళెములో చేరవచ్చును12 పాళెము వెలుపట నీకు
ఒక చోటు ఉండవలెను, ఆ బహిర్భూమికి నీవు వెళ్లవలెను. 13 మరియు నీ ఆయుధములుగాక గసిక యొకటి నీ యొద్ద ఉండవలెను.
నీవు బహిర్భూమికి వెళ్లునప్పుడు దానితో త్రవ్వి వెనుకకు తిరిగి నీ మలమును కప్పివేయవలెను. 14 నీ దేవుడైన యెహోవా నిన్ను
విడిపించుటకును నీ శత్రువులను నీకు అప్పగించుటకును నా పాళెములో సంచరించుచుండును గనుక ఆయన నీలో అసహ్యమైన
దేనినైనను చూచి నిన్ను విడువకుండునట్లు నీ పాళెము పరిశుద్ధముగా ఉండవలెను. 15 తన యజమానుని యొద్దనుండి తప్పించుకొని
నీయొద్దకు వచ్చిన దాసుని వాని యజమానునికి అప్పగింపకూడదు. 16 అతడు తన యిష్టప్రకారము నీ గ్రామములలో ఒకదానియందు
తాను ఏర్పరచుకొనిన చోట మీతో కలిసి మీ మధ్య నివసింపవలెను; నీవు వాని బాధింపకూడదు. 17 ఇశ్రాయేలు కుమార్తెలలో
ఎవతెయు వేశ్యగా ఉండకూడదు. ఇశ్రాయేలు కుమారులలో ఎవడును పురుషగామిగా ఉండకూడదు. 18 పడుపుసొమ్మునేగాని కుక్క
విలువనేగాని మ్రొక్కుబడిగా నీ దేవుడైన యెహోవా యింటికి తేకూడదు. ఏలయనగా ఆ రెండును నీ దేవుడైన యెహోవాకు హేయములు.
19 నీవు వెండినేగాని ఆహారద్రవ్యమునేగాని, వడ్డికి వేయబడు దేనిని నీ సహోదరులకు వడ్డికియ్యకూడదు. 20 అన్యునికి వడ్డికి బదులు
ఇయ్యవచ్చునుగాని నీవు స్వాధీనపరచుకొనునట్లు చేరబోవుచున్న దేశములో నీ దేవుడైన యెహోవా నీవు చేయు ప్రయత్నములన్నిటి
విషయములోను నిన్ను ఆశీర్వదించునట్లు నీ సహోదరులకు వడ్డికి బదులు ఇయ్యకూడదు. 21 నీవు నీ దేవుడైన యెహోవాకు మ్రొక్కు
కొనిన తరువాత ఆ మ్రొక్కుబడిని చెల్లించుటకు తడవు చేయకూడదు. నీ దేవుడైన యెహోవా తప్పక నీవలన దాని రాబట్టుకొనును,
అది నీకు పాపమగును. 22 నీవు మ్రొక్కుకొనని యెడల నీయందు ఆ పాపముండదు. 23 నీ పెదవుల నుండి బయలుదేరిన మాటను
నెరవేర్చుకొని, నీ దేవుడైన యెహోవాకు మ్రొక్కుకొనిన ప్రకారము నీవు నీ నోట పలికినట్లు స్వేచ్ఛార్పణము నర్పింపవలెను. 24 నీవు నీ
పొరుగువాని ద్రాక్షతోటకు వచ్చునప్పుడు నీ యిష్టప్రకారము నీకు చాలినంతవరకు ద్రాక్షపండ్లు తినవచ్చునుగాని నీ పాత్రలో వాటిని వేసి
కొనకూడదు. 25 నీ పొరుగువాని పంటచేనికి వచ్చునప్పుడు నీ చేతితో వెన్నులు త్రుంచుకొనవచ్చును గాని నీ పొరుగువాని పంటచేని
మీద కొడవలి వేయకూడదు.

***Of fugitive servants, Usury, and other precepts.*** 23:9 When the host goeth forth against thine enemies, then keep thee from every wicked thing. 23:10 If there be among you any man, that is not clean by reason of uncleanness that chanceth him by night, then shall he go abroad out of the camp, he shall not come within the camp: 23:11 But it shall be, when evening cometh on, he shall wash *himself* with water: and when the sun is down, he shall come into the camp *again.* 23:12 Thou shalt have a place also without the camp, whither thou shalt go forth abroad: 23:13 And thou shalt have a paddle upon thy weapon; and it shall be, when thou wilt ease thyself abroad, thou shalt dig therewith, and shalt turn back and cover that which cometh from thee: 23:14 For the LORD thy God walketh in the midst of thy camp, to deliver thee, and to give up thine enemies before thee; therefore shall thy camp be holy: that he see no unclean thing in thee, and turn away from thee. 23:15 Thou shalt not deliver unto his master the servant which is escaped from his master unto thee: 23:16 He shall dwell with thee, *even* among you, in that place which he shall choose in one of thy gates, where it liketh him best: thou shalt not oppress him. 23:17 There shall be no whore of the daughters of Israel, nor a sodomite of the sons of Israel. 23:18 Thou shalt not bring the hire of a whore, or the price of a dog, into the house of the LORD thy God for any vow: for even both these *are* abomination unto the LORD thy God. 23:19 Thou shalt not lend upon usury to thy brother; usury of money, usury of victuals, usury of any thing that is lent upon usury: 23:20 Unto a stranger thou mayest lend upon usury; but unto thy brother thou shalt not lend upon usury: that the LORD thy God may bless thee in all that thou settest thine hand to in the land whither thou goest to possess it. 23:21 When thou shalt vow a vow unto the LORD thy God, thou shalt not slack to pay it: for the LORD thy God will surely require it of thee; and it would be sin in thee. 23:22 But if thou shalt forbear to vow, it shall be no sin in thee. 23:23 That which is gone out of thy lips thou shalt keep and perform; *even* a freewill offering, according as thou hast vowed unto the LORD thy God, which thou hast promised with thy mouth. 23:24 When thou comest into thy neighbour's vineyard, then thou mayest eat grapes thy fill at thine own pleasure; but thou shalt not put *any* in thy vessel. 23:25 When thou comest into the standing corn of thy neighbour, then thou mayest pluck the ears with thine hand; but thou shalt not move a sickle unto thy neighbour's standing corn.